Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 184 | హైదరాబాద్ | గురువారం 28 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## వందేమాతరానికి ముందు రాష్ట్ర గీతం ఆలపిస్తాం

కేంద్రహోంశాఖకు ఆదేశాలివ్వండి

ప్రధాని మోదీకి తమిళనాడు సీఎం విజయ్ విజ్ఞప్తి

సీఎం పదవి చేపట్టాక తొలిసారి ప్రధానితో భేటి

న్యూఢిల్లీ, మే27: వందేమాతరానికి ముందు తమిళనాడు రాష్ట్ర గీతం ఆలపిస్తామని, కేంద్రహోంశాఖకు ఆదేశాలివ్వాలని ప్రధాని మోదీకి తమిళనాడు సీఎం విజయ్ విజ్ఞప్తి చేశారు. కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించిన మేకేదాటు ప్రాజెక్టు సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధమని, అనుమతులు ఇవ్వకుండా జలశక్తి మంత్రిత్వ శాఖకు, కేంద్ర జలవనరుల ట్రిబ్యునల్‌కు సూచించాలని కోరారు. డీఆర్డీఓకు చెందిన సీఏబీఎస్ కేంద్రాన్ని తమిళనా డులో ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్రంలోని కీలక సమస్యలను త్వరగా

- మిగతా 2వ పేజీలో



## ఈడీ దాడులు

కేరళం మాజీ సీఎం పినరయి నివాసాలపై సోదాలు

సీపీఎం కార్యకర్తల నిరసన..ఈడీ అధికారుల కారుపై దాడి

నా ఇమేజీని దెబ్బతీసే కుట్ర: కేరళం మాజీ సీఎం విజయన్

కేరళం, మే 27: కేరళం మాజీ సీఎం పినరయి విజయన్ ఇళ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రిటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) కేసులో భాగంగా విజయన్ నివాసాలతో సహా కేరళంలోని పది ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేసింది. తిరువనంతపురంలో పినరయి నివాసంపై ఈడీ దాడులను వ్యతిరేకిస్తూ సీపీఎం కార్యకర్తలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. సోదాల అనంతరం తిరిగి వెళ్తున్న ఈడీ అధికారుల కారును అడ్డుకున్నారు. కొందరు రాళ్లతో కారుపై దాడి చేయ డంతో కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈక్రమంలో

- మిగతా 2వ పేజీలో





# కన్నీటిపాలు

## రైతులను నిండా ముంచిన అకాల వర్షం

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

యార్డులు, ప్యాక్స్ కేంద్రాల్లోని మొక్కజొన్న మొలకెత్తే పరిస్థితి

కొన్ని కేంద్రాల్లో టార్పాలిన్లు లేక రాత్రంతా వానలోనే ధాన్యానికి కాపలా కాసిన అన్నదాతలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, యాదాద్రి, మెదక్ జిల్లాల్లో తీవ్ర నష్టం

స్పందించిన ప్రభుత్వం.. కొనుగోళ్ల వేగం పెంచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి

తడిసిన ధాన్యాన్నీ సేకరిస్తాం: ఉత్తమ్

హైదరాబాద్, మే 27 (ప్రజాతీర్పు): ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయానికి ప్రకృతి మరో సారి కన్నెర్రజేసింది. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షం రైతుల కష్టాన్ని నీటిలో కలిపేసింది. పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలకు ఆశగా తీసుకొచ్చిన ధాన్యం, మొక్కజొన్న వర్షానికి తడిసిముద్దవగా.. కొన్నిచోట్ల నీటి ప్రవాహంలో ధాన్యం రాశులు కొట్టుకుపోయాయి. తమ పంట కళ్లముందే తడిసిపోతుండటంతో రైతులు నిస్సహాయంగా చూస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, మెదక్, మహబూబాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అకాల వర్షం తీవ్ర ప్రభావం చూపింది. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి నిల్వ ఉంచిన

- మిగతా 2వ పేజీలో



## వ్యోమగాములకు చంద్ర వాహనం

చందమామపై సులభంగా ప్రయాణించడానికి నాసా ఏర్పాట్లు

సీఎల్‌వీ--1'వాహనాన్ని తయారు చేయనున్న ఆస్ట్రోలాబ్

2028 నాటికి సాసాకు అందజేసే అవకాశం

వాహనం డిజైన్ చిత్రాలను విడుదల చేసిన నాసా

వాషింగ్టన్: చందమామపై మానవుడు అడుగుపెట్టి దశాబ్దాలు గడిచిపోయాయి. ఎన్నో దేశాలు రోవర్లను పంపించాయి. ఆ ఉపగ్రహం రహస్యాలు ఛేదించడానికి నిరంతరం పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. చంద్రుడి ఉపరితలంపై వ్యోమగాముల కోసం శాశ్వత ఆవాసం నిర్మించాలని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'నిర్ణయించింది. ఇందుకోసం ఒక రోడ్‌మ్యాప్ సిద్ధంచేసింది. చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద మానవుల నివాసానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని గుర్తించారు. ఎందుకంటే

- మిగతా 2వ పేజీలో



## తడిసిన ధాన్యాన్నీ కొనుగోలు చేయాలి

ప్రభుత్వ అసమర్థత వల్లే రైతన్నలకు ఈ దుస్థితి

అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి

పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, మే 27 (ప్రజాతీర్పు): రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు అండగా ఉండాలని బుధవారం ఒక ప్రకటనలో ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు

- మిగతా 2వ పేజీలో



## ప్రతి పౌరుడికీ డిజిటల్ సాంకేతికత

ఇంటింటికీ ఇంటర్నెట్.. ఏబీపీ కింద తెలంగాణలో టి ఫైబర్ అమలు చేస్తాం

కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో వీడియో కాన్ఫరెన్సులో సీఎం రేవంత్

హైదరాబాద్, మే 27 (ప్రజాతీర్పు): రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ డిజిటల్ సాంకేతికతకు చేరువవ్వాలన్నది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. ప్రతి పల్లెకూ, ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ అందించడం ద్వారా గ్రామీణంలోనూ విస్తృత స్థాయిలో సాంకేతికతను వినియోగించుకోనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం నుంచి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్(ఏబీపీ) కింద రాష్ట్రంలో టి ఫైబర్ ప్రాజెక్టును అమలు చేయడం ద్వారా.. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి,

- మిగతా 2వ పేజీలో

## పంట నష్టంపై పరిహారం ఇవ్వాలి



అంతులేని నిర్లక్ష్యం.. రైతుల పక్షాన బీజేపీ పోరు ఆగదు

నిరంతరాయంగా రైతు గోస-బీజేపీ భరోసా

పార్టీ కార్యాలయంలో చేరికల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్, మే 27 (ప్రజాతీర్పు): కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అన్నదాతలు కన్నీరు పెడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు విమర్శించారు. ఎన్నికల ముందు చివరి గింజ వరకు కొంటామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇప్పుడు రైతులను ఎందుకు రోడ్డున పడేశారని ప్రశ్నించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా పంటలు దెబ్బతిన్నాయ ని, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయి మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు లేవని, గోదాముల వసతి లేదని, కొనుగోళ్లు సరిగ్గా జరగడం లేదని మండిపడ్డారు. రైస్ మిల్లర్ల దగ్గరికి బలవంతంగా పంపిస్తూ హమాలీ పైసలు కూడా రైతుల నుంచే

- మిగతా 2వ పేజీలో

# తడిసిన ధాన్యాన్నీ కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. ప్రతి రైతుకు పార్టీ తరఫున అండగా నిలవాలని, పూర్తి మద్దతు, సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. రైతుల పక్షాన నిలబ డి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే వెంటనే మార్కెట్ యార్డులలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, మిగిలిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్లను తక్షణమే అందుబాటులో ఉంచాలన్నారు. 'రైతు కంటతడి పెడితే ఏ ప్రభుత్వానికీ మనుగడ ఉండదు' అని పేర్కొన్న కేటీఆర్.. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని హెచ్చరించారు.

# వందేమాతరానికి ముందు రాష్ట్ర గీతం ఆలపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



పరిష్కరిం చాలని ప్రధానికి విజయ్ వినతిపత్రం అందజేశారు. విజయ్ తమిళనాడు ముఖ్యమం త్రిగా బాధ్యతలు స్వీకరించాక బుధవారం ఢిల్లీలో ప్రధానమం త్రి నరేంద్ర మోదీతో తొలిసారి సమావేశమయ్యారు. దీంతో తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త సమీకర ణాలకు దారితీస్తుందనే చర్చ మొదలైంది. న్యూఢిల్లీలోని 'సేవా తీర్థ్'లో ప్రధానితో సీఎం విజయ్ సమావేశం సుమా రు 25 నిమిషాల పాటు సాగింది. వందేమాతరం వివాదం, మేకేదాటు ప్రాజెక్టు వివాదం, రక్షణ ప్రాజెక్టులు, శ్రీలంక నావికాదళం చేతిలో తమిళ మత్స్యకారుల అరెస్ట్ వంటి అంశాలను ఆయన ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. వందేమాతరం కంటే ముందే తమిళనాడు రాష్ట్ర గీతాన్ని ఆలపించేలా కేంద్ర హోం శాఖకు ఆదేశాలు ఇవ్వాలని విజయ్ ప్రధానిని కోరారు. తమిళ సంస్కృతి, అధికారిక నిబంధనల చుట్టూ తిరుగుతున్న ఈ వివాదంపై చర్చించారు. అలాగే కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించిన మేకేదాటు ప్రాజెక్టును విజయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి జరుగుతున్న భూమి పూజ సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ వివాదంతో సంబంధం ఉన్న అన్ని రాష్ట్రాల అనుమతి లేకుండా మేకేదాటు ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వవద్దని జలశక్తి మంత్రిత్వ శాఖకు, కేంద్ర జలవనరుల ట్రిబ్యునల్‌కు సూచించాలని కోరారు. శ్రీలంక నావికాదళం తమిళనాడు మత్స్యకారులపై దాడులు చేయడం, వారిని అరెస్ట్ చేయడం వంటి అంశాలపై విజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 58 మంది తమిళ మత్స్యకారులు శ్రీలంక జైళ్లలో ఉన్నారని, వారి 288 పడవలను సీజ్ చేశారని ప్రధానికి వివరించా రు. వారిని, వారి పడవలను త్వరగా విడిపించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రక్షణ రంగంలో తమిళనాడు పట్టును బలోపేతం చేయడానికి డీఆర్డీఓకు చెందిన సీఏబీఎస్ కేంద్రాన్ని తమిళనాడులో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ తన ఢిల్లీ పర్యటనలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌లను కూడా కలవనున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేతో కూడా విజయ్ సమావేశం కానున్నారు. అయితే తమిళనాడులో మారిన రాజకీ య పరిస్థితుల నేపథ్యంలో విజయ్ ఢిల్లీ పర్యటన దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇదిలా ఉంటే ప్రధాని మోదీని సీఎం విజయ్ కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్'లో పోస్టు చేసింది. అలాగే ఇటీవల నెద ర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రకటన విడదల చేసింది.

# ఈడీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు వారిని చెదరగొట్టి ఈడీ వాహనాన్ని అక్కడినుంచి పంపించారు.

### ఏమిటీ వివాదం?

మాజీ సీఎం విజయన్ కూతురు వీణా విజయన్‌కు చెందిన ఐటీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ నుంచి ఎలాంటి సేవలు పొందకుండానే సీఎంఆర్ఎల్ లక్షల రూపాయలు చెల్లించిందని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ) ఆరోపించిం ది. ఈ నివేదిక ఆధారంగానే ఈడీ దర్యాప్తు చేపట్టింది. మొత్తం రూ.2.7 కోట్లు సీఎంఆర్ఎల్ నుంచి ఎక్సాలాజిక్కు అందినట్టు ఆరోపణలు వచ్చాయి. ఐటీ సర్వీసులు, కన్సల్టెన్సీ సేవల మాటున ఈ చెల్లింపులు సాగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఈడీ కేసును కొట్టేయాలంటూ సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళం హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి సమయం కావాలన్న అభ్యర్థనను కూడా తోసిపుచ్చింది. ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) లేకపోయినా మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు కొనసాగించవచ్చని ఈడీకి కోర్టు సూచించింది. ఎస్ఎఫ్ఐఓ ఇప్పటికే ఈ విషయమై ఫిర్యాదు చేసిందని గుర్తుచేసింది. ఈ క్రమంలో తిరువనంతపురం, కన్నూరులోని విజయన్ నివాసాలతో పాటు పలు కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. సీఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శశిధరన్‌కర్త, మాజీ మంత్రి మహమ్మద్ రియాస్ (కోజికోడ్) నివాసాల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. మరోవైపు, ఈ ఆరోపణలను మాజీ సీఎం విజయన్ కొట్టిపారేశారు. తమ ఇమేజీని దెబ్బతీసే లక్ష్యంగా ఈ ఆరోపణలు పుట్టుకొచ్చాయని, దేశంలోని ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని కేంద్రం చేస్తున్న దాడుల్లో భాగమే ఇదని పేర్కొన్నారు.

### కేంద్ర సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోంది : కేజ్రీవాల్

విజయన్ నివాసాలపై ఈడీ దాడులపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచడానికి కేంద్ర సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఈ విషయంపై నిలదీసిన తర్వాతే ఈడీ రంగంలోకి దిగడం చూస్తుంటే బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న సంబంధాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# కన్నీటిపాలు



(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం బస్తాల్లోకి నీరు చేరడంతో రైతులు మళ్లీ వాటిని ఎండబెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కొన్నిచోట్ల రైతులు రాత్రివేళ కుటుంబ సభ్యులతో కలిసి ధాన్యం నిల్వలు తడవకుండా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాంట్రాక్ట్ లారీలు సమయానికి రాకపోవడంతో ధాన్యం బస్తాలు కేంద్రాల్లోనే పేరుకుపోయాయి. వర్షం మొదలవగానే రైతులు పరుగులు తీస్తూ బస్తాలపై ప్లాస్టిక్ కవర్లు కప్పినా ప్రయోజనం లేకపోయింది. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు లేక రైతులు రాత్రంతా వానలోనే ధాన్యానికి కాపలా కాశారు. మొక్కజొన్న రైతుల పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. వారాల తరబడి మొక్కజొన్నను కొనుగోలు చేయకుండా మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌లలోనే నిల్వ ఉంచుతుండటంతో... తడిసిన మొక్కజొన్న మొలకెత్తే పరిస్థితి తలెత్తింది. కొనుగోళ్లలో జాప్యం, గన్నీ సంచుల కొరత, లారీల లేమి కారణంగానే ఈ నష్టం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా అకాల వర్షంతో పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. కొనుగోళ్లలో వేగం పెంచాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అకాల వర్షానికి తడిసిన వడ్లను పౌరసరఫరాల శాఖ కొనుగోలు చేస్తుందని, ఆందోళన చెందొద్దని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

### జిల్లాల వారీగా పరిస్థితి ఇదీ...

మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోయాయి. 'వారం రోజులుగా లారీలు వస్తాయని చెబుతున్నారు.. ఇప్పటికీ రాలేదు. ఒక్క వానతో మా కష్టం అంతా పోయింది' అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట, సూరారం కొనుగోలు కేంద్రాల్లో కూడా రోజుల తరబడి లారీలు రాకపోవడంతో ధాన్యం ఎండకు ఎండి, వానకు తడిసే పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల తడిసిన మొక్కజొన్న మొలకెత్తే పరిస్థితి ఏర్పడింది. మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచేడ్, రామాయంపేట, చేగుంట మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. నిజాంపేట మండలంలో కల్లాలు లేక రైతులు రహదారులపైనే ధాన్యం ఆరబోసుకున్నారు. వర్షం రావడంతో రోడ్లపై ఉన్న వడ్ల కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. కామారెడ్డి జిల్లా రాజంపేట ప్రాంతంలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. సదాశివనగర్ మండలం మల్లుపేట, ఎల్లారెడ్డి పరిసరాల్లో కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిచిపోయింది. జగిత్యాల జిల్లా ధర్మపురి మార్కెట్ యార్డులో వర్షం కారణంగా ధాన్యం, మక్కలు తడిశాయి. పెద్దపల్లి, మంథని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వడ్ల కుప్పలు, బస్తాలు పూర్తిగా తడిచిపోయాయి. బలమైన గాలులకు టార్పాలిన్లు ఎగిరిపోవడంతో వర్షపు నీరు ధాన్యంలోకి చేరింది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసిపోయింది. రాత్రివేళ రైతులు ప్లాస్టిక్ షీట్లు కప్పి కాపాడేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలంలో పంటలను కాపాడేందుకు వెళ్లిన నలుగురు రైతులు గోడ కూలి మృతి చెందిన ఘటన అకాల వర్షాల తీవ్రతను ప్రతిబింబిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, హమాలీలు, లారీలు లేకపోవడం వల్లే ధాన్యం ఎక్కువ రోజులు కేంద్రాల్లోనే నిల్వ ఉండిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అచ్చంపేట మార్కెట్‌కు వడ్లు తీసుకొచ్చి చాలా రోజులైనా కాంటా వేయలేదు. కుప్పలుగా పోసిన ధాన్యం మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి తడిసింది. నిద్రిస్తున్న సమయంలో భారీ వర్షం రావడంతో ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. కనీసం తడిసిన వడ్లను వెంటనే కొనాలి.

--రషీదా, మల్లెల తీర్థం, నాగర్ కర్నూల్ జిల్లా

### చివరి గింజ వరకూ కొంటాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితిపై ఉత్తమ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, కలెక్టర్లు, పోలీస్, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ఇప్పటికే తడిసిన 9,214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేందుకు ఇసుక రవాణా లారీలను కూడా వినియోగిస్తున్నామని చెప్పారు. రైతులకు ఇప్పటికే రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీనివల్ల 8.15 లక్షల మంది రైతులు లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 44.67 లక్షల మెట్రిక్ టన్నులు సాధారణ రకాలు కాగా, 12.33 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ చేపడుతున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ తగిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

# ప్రతి పౌరుడికీ డిజిటల్ సాంకేతికత

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించను న్నారు. రాష్ట్రంలో ఏబీపీని సజావుగా అమలు చేసే దిశగా చేపట్టాల్సిన ముఖ్యమైన అంశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఏబీపీ అమలుకు సంబంధించిన ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదలను వేగవంతం చేయడంపై చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ వరకూ రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేయడంపై స్పష్టమైన విధానం ఉండాలని సీఎం రేవంత్ సూచించారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి శక్తిమంతమైన హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే తెలంగాణ దార్శనికతపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.

### గ్రామీణ ప్రజలకు విశేష ప్రయోజనాలు

ఈ ప్రాజెక్టు ద్వారా నేరుగా గ్రామీణ ప్రజలకు పలు ప్రయోజనాలు అందనున్నాయి. గ్రామీణ డిజిటల్, ఏఐ ఆధారిత విద్యను ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ విద్యార్థులకు అందించవచ్చు. స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, ప్రపంచ స్థాయి డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి వస్తుంది. పట్టణ-గ్రామీణ విద్యా అంతరాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులకు సురక్షిత నెట్‌వర్క్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందుతాయి. తద్వారా ప్రైవేటు ఆపరేటర్లకు చెల్లిస్తున్న అధిక ఇంటర్నెట్ ఖర్చులు తగ్గుతాయి. మారుమూల పీహెచ్‌సీలకు కూడా టెలి మెడిసిన్ విధానంలో అత్యున్నత వైద్యసేవలు అందించడం సాధ్యమవుతుంది. స్పెషలిస్టు వైద్యుల సలహాలు, ఆధునిక డయాగ్నొస్టిక్ సేవలను అందించవచ్చు. హైస్పీడ్ ఇంటర్నెట్‌తో గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు అందించవచ్చు. పంచాయతీల్లో సీసీ టీవీల నిఘా, ఈ గవర్నెన్స్, పౌర సేవలు, డిజిటల్ చెల్లింపుల వంటివి అందుబాటులోకి వస్తాయి. డిజిటల్ తెలంగాణ దార్శనికత సాకారమవుతుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం ప్రస్తావించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

### రింగ్ ఆర్కిటెక్చర్‌తో అనుసంధానం

"తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే బలమైన నెట్‌వర్క్ కోసం.. ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం.. కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకోవడం వంటి ప్రక్రియలతో నిజమైన డిజిటల్ తెలంగాణకు పునాది పడనుంది. రాష్ట్రంలో ఏకీకృత డిజిటల్ సాంకేతికత వైపు ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలను చేపడుతోంది. టి ఫైబర్ నెట్‌వర్క్ ప్రతి గ్రామ పంచాయతీని రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా అనుసంధానించనుంది. రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఒక మార్గంలో అంతరాయం ఏర్పడినా.. ప్రత్యామ్నా య మార్గం ద్వారా సేవలు నిరంతరం కొనసాగు తాయి. తద్వారా గ్రామీణ తెలంగాణకు నిజమైన నిరంతర హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అందనుంది. నెట్‌వర్క్ దెబ్బతిన్న.. ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3,089 గ్రామాలకు మొదటి దశలో డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరణ చేపట్టనున్నాం. ఏబీపీ కింద ఈ గ్రామాలను ఆధునిక, భవిష్యత్తు అవసరాలకు సరిపడే ఫైబర్ మౌలిక సదుపాయాలతో రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా అనుసంధానిస్తారు.

# వ్యోమగాములకు చంద్ర వాహనం

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ దాదాపు నిరంతరంగా సూర్యరశ్మి లభిస్తుంది. మంచు రూపంలో నీటి నిల్వలు ఉన్నాయి. మనుషులు అక్కడే దీర్ఘకాలం ఉంటూ తమ పరిశోధనలు సాగించవచ్చు. తొలుత చందమామపై స్థావరాలు ఏర్పాటు చేసుకొని, అక్కడి నుంచి భవిష్యత్తులో అంగారక గ్రహానికి మానవ సహిత యాత్రలు చేయాలన్నది నాసా ప్రణాళిక. కఠినమైన రాళ్లు రప్పలు, దుమ్ముధూళి, తీవ్రమైన వేడి, చలితో కూడిన చంద్రుడి ఉపరితలంపై తిరగడం అనుకున్నంత సులభం కాదు. ఒకటి ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించాల్సి ఉంటుంది. బరువైన యంత్రాలు, సామగ్రిని కూడా మోసుకెళ్లాలి. ఈ సమస్య పరిష్కారంపై నాసా దృష్టి పెట్టింది. లూనార్ టెరైన్ వెహికల్ సర్వీసెస్(ఎల్‌టీవీఎస్) కార్యక్రమంలో భాగంగా మానవ సహిత రోవర్లను నిర్మించడానికి కాలిఫోర్నియాకు చెందిన ఆస్ట్రోలాబ్ సంస్థను ఎంపిక చేసింది. చందమామపై వ్యోమగాములు సులభంగా తిరగడానికి వీలుగా వాహనాలు తయారు చేసి ఇవ్వాలని సూచించింది. ఈ కాంట్రాక్ట్ విలువ 219 మిలియన్ డాలర్లు. చంద్రుడి ఉపరితలంపై ప్రయాణించడానికి 'సీఎల్‌వీ--1'వాహనాన్ని ఆస్ట్రోలాబ్ సంస్థ నిర్మించి 2028 నాటికి నాసాకు అందజేసే అవకాశం ఉంది.

### ఏమిటీ చంద్ర వాహనం?

ఆస్ట్రోల్యాబ్ మొదట్లో ఫ్లెక్స్ అనే రోవర్‌ను తయారు చేసింది. ఇది సరుకు రవాణా, శాస్త్రీయ పరిశోధనలు, సాధారణ పనుల కోసం తోడ్పడుతుంది. కానీ, ఇది తమ అవసరాలకు సరిపోదని నాసా తేల్చిచెప్పింది. అందుకే ఫ్లెక్స్ రోవర్‌లో భారీ మార్పులు చేశారు. సీఎల్‌వీ--1గా డిజైన్ చేశారు. ఇది కేవలం సామగ్రి రవాణా చేయడానికి కాకుండా.. ప్రధానంగా సూట్లు ధరించిన ఇద్దరు వ్యోమగాములను, వారి పరికరాలను రవాణా చేయడానికి వీలుగా మార్చారు. చంద్రుడి ఉపరితలంపై శాశ్వత స్థావరం నిర్మాణానికి, సిబ్బందిని ఒకచోటు నుంచి మరో చోటుకు చేరవేయడానికి సీఎల్‌వీ--1 చక్కగా తోడ్పడుతుందని నాసా అధికారులు వెల్లడించారు. ఈ వాహనం చిత్రాలను తాజాగా నాసా విడుదల చేసింది. ఇది నాలుగు చక్రాలతో కూడిన కారులాంటి వాహనం. స్పేస్ సూట్లు ధరించిన ఇద్దరు వ్యోమగాములు సులభంగా ఎక్కడానికి, దిగడానికి అనుకూలంగా డిజైన్ రూపొందించారు. గాలి లేని టైర్లు ఉంటాయి. చందమామపై వదులుగా ఉన్న నేలపై ఇవి బలమైన పట్టును అందిస్తాయి. కొంత వాలుగా ఉన్న ప్రాంతాలను, రాతి అడ్డంకులను అధిగమించడంలో సహాయపడతాయి. ఆస్ట్రోలాబ్ సంస్థ వెంటూరీ స్పేస్ అనే సంస్థతో కలిసి ఈ చంద్ర వాహనాలను అభివృద్ధి చేస్తోంది.

# పంట నష్టంపై పరిహారం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

వసూలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తుండటంతో రాత్రికి రాత్రే ధాన్యాన్ని షిఫ్ట్ చేసే డ్రామాలకు తెరలేపారని దుయ్యబట్టారు. రైతుల కోసం బీజేపీ చేపట్టిన రైతు గోస--బీజేపీ భరోసా యాత్ర నిరంతరాయంగా కొనసాగుతుందని, గురువారం నిర్మల్‌లో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి విడత యాత్ర ముగుస్తుం దని, కానీ రైతుల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో బుధవారం పార్టీ చేరికల కార్యక్రమం జరిగింది. రాంచందర్ రావుసమక్షంలో హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెంఇన వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఐఆర్ఎస్ అధికారి సుధాకర్ రెడ్డితోపాలు పలువురు ప్రముఖులు బీజేపీలో చేరారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో తక్షణమే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అకాల వర్షాల వల్ల జరిగిన పం ట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన మామిడి , ఇతర పంటల రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలన్నారు. అసెంబ్లీలోనూ బీఆర్ఎస్‌కు సున్నానే.. బీజేపీ ఎల్లప్పుడూ దేశం కోసం నిర్మాణాత్మకమైన పంథాలో పనిచేస్తుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వినాశకరమైన ఆలోచనలతో ఉన్నాయని మండిపడ్డారు. ఇప్పటికే బీఆర్ఎస్‌కు పార్లమెంట్‌లో సున్నా ప్రాతిని ధ్యం అయిపోయిందని, భవిష్యత్తులో అసెంబ్లీలోనూ వారికి సున్నానే వస్తుందని జోస్యం చెప్పారు. దేశాన్ని, తెలంగాణను కాపాడుకోవడానికి రాష్ట్రంలోని మేధావులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరి, నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే కాలంలోనూ మోదీయే మళ్లీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె. అద్వానీ వంటి నేతలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ విధానాలను విమర్శించారే తప్ప దేశాన్ని ఎన్నడూ విమర్శించలేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ తామే శాశ్వతంగా పాలించాలనే అహంకారంతో, ఒక ఓబీసీ సామాజికవర్గానికి చెందిన సామాన్యుడు ప్రధాని కావడాన్ని జీర్ణించుకోలేకపోతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఈ రోజు కేవలం మోదీకో, బీజేపీకో వ్యతిరేకం కాదని, ఏకంగా భారతదేశానికే వ్యతిరేకంగా మారిపోయిందని మండిపడ్డారు.

### అబద్ధపు ప్రచారాలు..

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఇప్పటివరకు దాదాపు రూ.13 లక్షల కోట్ల నిధులను, ప్రాజెక్టులను కేటాయించిందని తెలిపారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి కోట్లాది రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని, రాష్ట్రంలో జరుగుతున్న పూర్తి వరి ధాన్యం కొనుగోళ్ల నిధులను కేంద్రమే రీయింబర్స్ చేస్తోందని తెలిపారు. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కళ్లకు గంతలు కట్టుకుని కేంద్రం ఏమీ ఇవ్వలేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని, వారు రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్, హుజూర్ నగర్ బీజేపీ సీనియర్ నాయకురాలు శ్రీలత, తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రమాబాయి అంబేద్కర్ 91వ వర్ధంతిని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులు అర్పించారు. .

### రాష్ట్రంలో కమీషన్ల పాలన

బాన్సువాడ, మే 27 (విజయక్రాంతి): బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో దాచుకో దోచుకో పాలన సాగించిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నీకెంత నాకెంత అంటూ మంత్రులు కబీషన్ల పాలన సాగిస్తూ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో బీజేపీ కార్యక ర్తలకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వహించారు.



## డాక్టర్ కు జీవన్ రెడ్డి పరామర్శ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 27.**

జగిత్యాల కు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, భారతి హాస్పిటల్ అధినేత డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ తల్లిగారు రాచకొండ భారతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీమంత్రి, బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం వారి స్వగృహంలో డాక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తాటిపర్తి రామ చంద్రారెడ్డి, అమిత్ తదితరులు ఉన్నారు.



## ఐటీఐ కళాశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమం

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 26:**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఐటీఐ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పొగాకు ఉత్పత్తుల వినియోగం, ధూమపానం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. రాజమౌళి మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన 2026 సంవత్సరపు థీమ్ “ఆకర్షణను బహిర్గతం చేయడం: నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం” అని తెలిపారు. జూపూగా చట్టం-2003 ప్రకారం బహిరంగ ప్రదేశాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థల్లో పొగ తాగితే రూ.200 నుంచి రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మధుసూదన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథనిలో ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి

**మంథని, మే 27 (ప్రజాతీర్పు)**



మంథనికి విచ్చేసిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను బోయిన్‌పేట్ 6వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఎంపీని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణ తొలి ఆర్థిక శాఖ మంత్రిగా సేవలందించిన ఈటెల రాజేందర్ ప్రస్తుతం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన అనుభవం, మార్గదర్శకత్వం తమకు స్ఫూర్తినిస్తోందని పోతరవేని శ్రీలతక్రాంతి తెలిపారు.



## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

- అధికారుల సమన్వయంతో అన్ని పనులు పూర్తి చేయాలి
- ఆర్డీఓ గంగయ్య

**(దుర్గం నగేష్, ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 27 :**

జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ గంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం వంటి పనులను పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను ప్రోటోకాల్ ప్రకారం పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. వేడుకల ప్రాంగణంలో ఏఎన్ఎంల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరా ఏర్పాట్లు మున్సిపల్ శాఖ ద్వారా చేయాలని సూచించారు. ఆహ్వాన పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం అందరికీ చేరేలా చూడాలని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు వేడుకలకు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మే 29 సాయంత్రం నాటికి అందజేయాలని తెలిపారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సీ విభాగం సూపరింటెండెంట్ కుమారస్వామి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసీల్దార్ రాజయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ఇల్లందు) మే 27**



ఇల్లందు :పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన చీరల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరుతెలంగాణ రాష్ట ప్రజలందరి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది-ఎమ్మెల్యే కనకయ్య ప్రభుత్వం ఏర్పడినమూడురోజులకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చేసుకుంటూ ముందుకు వెళుతున్నాంఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఉచిత విద్యుత్ సన్న బియ్యం,ఇందిరమ్మ ఇల్లు,మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు అమలు చేస్తున్నాం.గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా ప్రజలందరికీ తెలుసుఎన్ని పథకాలు ఇచ్చిన హంగు ఆర్భాటం, పబ్లిసిటీ లేకుండా ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంది వచ్చే నెలలో అర్హులైన పేదలందరికీ పెన్షన్లు రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నాం కోటి మంది మహిళా సోదరి మనులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సోదరీమణులకు చీరలు పంపిణీ చేస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలోని మహిళా సోదరీమణులకు ప్రజా ప్రభుత్వశీ ఇందిరా మహిళా శక్తి పథకంక్రింద లిఉచితంగా పంపిణీ చేస్తున్నచీరల పంపిణీ కార్యక్రమానికి ఇల్లందు పురపాలక సంఘం కార్యాలయం నందు ముఖ్యఅతిథిగాహాజరై మహిళా సోదరీమణులకు చీరలు పంపిణీ చేసిన ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు పురపాలకం చైర్మన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ వైస్ చైర్మన్ పెండేల రాజు పురపాలకం కమిషనర్ శ్రీకాంత్ కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి హసీనా,పర్రె స్వర్ణలత,కౌన్సిలర్లు ఎస్కే సైద్మియా,అజ్మీర వంశీ,ఎండి కుష్బూ చిల్లా విజయభారతి,రాధ కమల్ కోరి,గోపగాని రాజు గౌడ్,రేఖ స్వరూప,గందె పద్మ,మెరుగు కార్తీక్ మొగిలిలక్ష్మి, రంపరమ్య,దండు సారయ్య నీరుడు ఉపేంద్ర,సోనీ భాయి కోరి,ఉల్లింగ విజయలక్ష్మి,ఎండి జాఫర్,నీలపు రమేష్ కొర్లపాటి శీవ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

- రజక భూమిపై ఎమ్మెల్యే పేరుతో బోర్డులపై ఆగ్రహం
- చిట్యాల ఐలమ్మ పేరుతో నామకరణం చేయాలని డిమాండ్






**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 27:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రజకుల భూమి వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును కీర్తిస్తూ ఏర్పాటు చేసిన విజ్జన్ననగర్ బోర్డును రాష్ట్ర రజకసంఘం తీవ్రంగా వ్యతిరేకించింది. రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా రాజకీయ నాయకుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయడం సమాజాన్ని అవమానించడమేనని రాష్ట్ర రజకసంఘం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు పాలడుగుల కనకయ్య రజక మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పోరాట యోధురాలు వీర వనిత చిట్యాల ఐలమ్మ పేరును పెట్టాల్సిన స్థలంలో రాజకీయ నాయకుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయడం తగదన్నారు. కొందరు స్వార్థపూరిత నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రజక కులాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మెప్పుకోసం కాంగ్రెస్ ముసుగులో ఉన్న కొందరు రజకసంఘ నాయకులు రజక జాతిని ఉపయోగించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎమ్మెల్యే భజన చేయాలనుకుంటే ఇతర మార్గాలు ఎన్నుకోవచ్చని, కానీ రజక జాతి పేరును వాడుకునే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రజకులకు 100 ఇందిరమ్మ ఇళ్లు, దోబీఘాట్ నిర్మాణం వంటి హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు రజకుల భూమిపై బోర్డులు ఏర్పాటు చేస్తూ రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మపై గౌరవంతో ఆమె విగ్రహాలను పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే రాజకీయాలను సమాజం సహించదన్నారు. ఎమ్మెల్యే పేరుతో ఏర్పాటు చేసిన అనధికారిక బోర్డులను వెంటనే తొలగించి, చిట్యాల ఐలమ్మ పేరుతో నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర రజకసంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మంచిర్యాల నుండి చెన్నూరు వరకు జైపూర్ మండల గ్రామాల మీదుగా నడిచే ఆర్డినరీ (పల్లె వెలుగు) బస్ సర్వీసును తిరిగి పునఃప్రారంభించాలి :

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) మే27**



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ని యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. చెన్నూరు అసెంబ్లీ పరిధిలోని గ్రామాల ప్రజలు ప్రతిరోజూ విద్య, ఉద్యోగం, వైద్య అవసరాల నిమిత్తం రవాణాపై ఆధారపడుతున్న నేపథ్యంలో, గత దీ=ూ/ి=ూ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఆర్డినరీ (పల్లెవెలుగు) బస్ సర్వీసును పునఃప్రారంభించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ చెన్నూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల నుండి నర్వా, జైపూర్, పెగడపల్లి, గంగిపెల్లి, బెజ్జాల, షెట్పల్లి, మద్దులపల్లి, నర్సింగాపూర్, కుందారం, ఎల్కంటి క్రాసింగ్, వెలాల, గోపాలపూర్, పౌనూర్, శివ్వారం గ్రామాల మీదుగా చెన్నూరు వరకు ఉదయం చెన్నూరు నుండి మంచిర్యాలకు, సాయంత్రం మంచిర్యాల నుండి చెన్నూరు వరకు పల్లెవెలుగు బస్ సర్వీసును తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు మరియు రోగులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ బస్ సర్వీస్ పునఃప్రారంభం ద్వారా వేలాది మందికి ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. వినతిపత్రంపై మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి సంబంధిత డిపో మేనేజర్‌కు విషయాన్ని తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ, “ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని. గ్రామీణ ప్రజలకు అవసరమైన రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే నమ్మకంతోనే మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి గారికి వినతిపత్రం అందజేశాము. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తాము” అని అన్నారు.

# విధి ఒక సందర్భం... కర్మ నీ సత్తా!

ఈ అనంత విశ్వంలో ప్రతి జీవికీ ఒక ప్రత్యేక స్థానం, ఒక నిర్దిష్టమైన ప్రయోజనం ఉన్నాయి. ఒక చిన్న విత్తనం నేలలో పడినప్పుడు, దానికి తన వేర్లు ఎంత లోతుకు వెళ్లాలో, తన లేత రెమ్మలు ఏ దిశగా విస్తరించాలో ముందే ఎవరైనా చెప్తారా? దానికి తెలియదు, మనకూ కనపడదు. అయినా అది ప్రకృతి రహస్యాన్ని పుణికిపుచ్చుకుని మొలకెత్తుతుంది, మహావృక్షంగా ఎదుగుతుంది, పుష్పిస్తుంది, మధుర ఫలాలను అందిస్తుంది.మానవ జీవితమూ అంతే విధాత చేత లిఖించబడిన ఒక అద్భుత మహా కావ్యం. ఇందులో ప్రతి అధ్యాయమూ, ప్రతి చరణమూ మనం అనుభవపూర్వకంగా చదివి తెలుసుకున్నప్పుడే దాని పరమార్థం బోధపడుతుంది.తెలుగు భాషలో విధి అనే పదం వింటేనే మనసులో ఎంతో గాఢమైన, నిగూఢమైన అనుభూతి కలుగుతుంది. విధాత అంటే సృష్టికర్త. అతడి సంకల్పం ప్రకారం, అతడి తలపున రాయబడినదే మన జీవితం. ఈ తాత్విక చింతన వేల సంవత్సరాల భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి మనకు అందింది. బ్రహ్మ లిఖితం మారదు అని పెద్దలు చెప్పే మాటలు నేటికీ మన గుండెల్లో మారుమోగుతూనే ఉంటాయి. కానీ ఈ మాటల అసలు అంతరార్థం ఏమిటి? విధి బలంగా ఉందని మనం చేతులు ముడుచుకుని నిష్క్రియగా కూర్చోవాలా? లేక మన కర్మకు మనమే కర్తలమని తెలుసుకుని ముందడుగు వేయాలా?విధి అనేది మనం కళ్ళు మూసుకుని నడవాల్సిన రహదారి కాదు అది మనం మన శ్రమతో తీర్చిదిద్దుకోవాల్సిన బంజరు భూమి. ఇక్కడ కర్మే మన నాగలి, ధృఢ సంకల్పమే మన చేతిలోని విత్తనం.కురుక్షేత్ర మహాసంగ్రామంలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి ఉపదేశించిన భగవద్గీత ఈ సందేహాలన్నింటికీ అద్భుతమైన సమాధానం ఇస్తుంది.”కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన”నీ అధికారం కేవలం కర్మ చేయడంపైనే ఉన్నది, దాని ఫలితంపై కాదు. ఇది విధికి లొంగిపోవాలని చెప్పే నిరాశావాదం కాదు, విధి స్వభావాన్ని అర్థం చేసుకుని, ప్రతికూలతల్లోనూ తన ధర్మాన్ని నిర్వర్తించే పరమ జ్ఞానం. విధాత తలపున మన హస్తాల్లో జీవిత రేఖలు రాయబడినప్పటికీ, ఆ రేఖల పరిధిలో ఎలా నడవాలో, ఎంత గొప్పగా జీవించాలో నిర్ణయించే విచక్షణ మాత్రం మన చేతిలోనే ఉన్నది.తెలుగు సంప్రదాయంలో విధిని దైవఘటన అని కూడా పిలుస్తారు. ప్రకృతి నియమాల ప్రకారం జరిగే అనూహ్య సంఘటనలన్నీ విధి యొక్క వ్యక్తీకరణలే. ఒక చిన్న పక్షి అల్లిన గూడు మొదలుకొని, నదులు వంకరటింకరగా ప్రవహిస్తూ సముద్రంలో కలవడం వరకూ అన్నీ ఆ విధాత రాసిన వ్రాతలే. అయితే, మానవుడు మాత్రం ఆ వ్రాతను చదివే మానసిక శక్తిని, దాని వెనుక ఉన్న మర్మాన్ని అర్థం చేసుకునే విజ్ఞానాన్ని ప్రకృతి నుండి ఒక ప్రత్యేక వరంగా పొందాడు. అదే అతడిని సృష్టిలోని మిగతా జీవుల కంటే విభిన్నంగా, ఉన్నతంగా నిలబెడుతోంది.భగవాన్ శ్రీ రమణ మహర్షి ఒక సందర్భంలో ఎంతో చక్కగా చెప్పారు. విధి అనేది అజ్ఞానికి



బంధించే సంకెల, కానీ జ్ఞానికి అది స్వేచ్ఛను ప్రసాదించే మార్గం. తెలుగు ప్రజాకవి వేమన తన ఆటవెలది పద్యాల్లో జీవితాన్ని ఒక నాటకరంగంతో పోల్చారు. దేవుడు రాసిన నాటకంలో మనిషి కేవలం పాత్రధారి మాత్రమే కావచ్చు, కానీ ఆ పాత్రకు ఎంతటి ప్రాణం పోస్తావు, ఎంత నిజాయితీగా నటిస్తావు అనేది పూర్తిగా నీ ప్రతిభపైనే ఆధారపడి ఉంటుంది. పోతన మహాకవి కూడా తన భాగవతంలో జ్ఞానాన్ని విధితో అనుసంధానిస్తూ, భగవత్ చింతనతో విధిని ఎలా జయించవచ్చో వివరించారు. ఆధునిక మానవుడికి విధి అనే మాట వినగానే ఒక రకమైన అభద్రతాభావం, భయం కలుగుతాయి. నా జీవితం అంతా ముందే రాసి పెట్టి ఉంటే ఇక నాకు స్వేచ్ఛ ఎక్కడుంది అనిపిస్తుంది. కానీ ఈ యాంత్రిక భావన తప్పు. విధి అనేది మన స్వేచ్ఛను హరించే ఇనుప శృంఖలం కాదు అది మనకు ప్రకృతి ఇచ్చిన ఒక సందర్భం, ఒక వేదిక. ఆ సందర్భంలో మనం ఎలా స్పందిస్తాం, ఏ నిర్ణయం తీసుకుంటాం అనేది మన స్వేచ్ఛాఇచ్ఛ (ఖీతీవవ ఔఱశ్రీశ్రీ). ఆ స్వేచ్ఛాఇచ్ఛనే కర్మ అంటారు. కర్మ మన చేతిలో ఉన్న ఆయుధం, ఫలితం కాల గమనంలో విధి నిర్ణయించే పరిణామం.ప్రపంచ చరిత్రను గమనిస్తే ఎందరో మహానుభావులు జన్మించారు. శ్రీరామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు అత్యంత కఠినమైన పరిస్థితుల్లో, కష్టాల సుడిగుండంలో పుట్టి పెరిగినవారే. విధి వారికి నిరంతర కష్టాలను ఇచ్చింది కానీ వారి అచంచలమైన సంకల్పం ఆ కష్టాలనే విజయానికి పునాదులుగా మార్చింది. మనిషిని పరీక్షించి, లోపాలను సరిదిద్ది, అతడిని పరిశుద్ధమైన బంగారంగా మార్చడమే విధాత తలపులోని రహస్యం. తెలుగునాట జన్మించిన మహాకవి శ్రీనాథుడు జీవితం క్షణభంగురం అన్నాడు. నీటిపై బుడగ లాంటి ఈ అశాశ్వత జీవితాన్ని అర్థవంతంగా, ఆదర్శవంతంగా మార్చుకోవడంలోనే మానవ శ్రేష్ఠత దాగి ఉంది. ఆకాశం నుండి కురిసే వర్ష బిందువు ఎలాగైనా సముద్రంలో కలిసిపోతుంది కానీ కలిసేంత వరకు అది ఎంత స్వచ్ఛంగా ప్రయాణించింది, ఎందరి దాహాన్ని తీర్చిందనేదే ముఖ్యం. విధాత మనకు ఇచ్చిన ఈ జన్మను, ఈ అవకాశాలను సమాజ శ్రేయస్సు కోసం ఉత్తమంగా వినియోగించుకోవడమే నిజమైన జీవన సఫలత.ఈ డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ విధిని నిందించడం మాని, కర్మను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనారోగ్యం పాలైనప్పుడు నా విధి ఇంతే అని నిట్టూర్చే బదులు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలితో ఆరోగ్య సాధనకు కృషి చేయాలి. వ్యాపారంలో నష్టాలు వచ్చినప్పుడు నాకు అదృష్టమే లేదు అని కుంగిపోయే బదులు, లోపాలను విశ్లేషించుకుని కొత్త వ్యూహాలను రచించాలి. విధి మనకు ఇచ్చే క్లిష్ట పరిస్థితులు మన మనోబలానికి పరీక్షలే తప్ప, అవి మన జీవితాన్ని ముగించే అంతిమ శాసనాలు కావు. అదే సమయంలో, జీవితంలో అన్ని విషయాలను మనమే నియంత్రించలేమనే కఠిన సత్యాన్ని గ్రహించడం కూడా అంతే ముఖ్యం. ప్రియమైన వారిని కోల్పోవడం, అనుకోని ఆర్థిక విపత్తులు, ప్రకృతి వైపరీత్యాలు మన చేతుల్లో లేవు. అటువంటి హృదయ విదారక సందర్భాల్లో విధి అనే తాత్విక భావన మనకు మానసిక ఓదార్పును, ప్రశాంతతను అందిస్తుంది. అది బలహీనత కాదు, జీవిత పరమార్థాన్ని అంగీకరించే మహోన్నత జ్ఞానం. జరిగింది జరిగింది, జరగవలసింది జరుగుతుంది అనే ఈ నిగూఢమైన సత్యంలోనే మనిషి నిలదొక్కుకోవడానికి కావలసిన మనోనిబ్బరం దాగి ఉంది.విధి అనే మహాసముద్రంలో మన జీవితం ఒక చిన్న పడవ వంటిది. సముద్రపు ఉవ్వెత్తున లేచే అలలను మనం ఆపలేకపోవచ్చు, కానీ పడవను సరైన దిశలో నడిపించే తెడ్డు మాత్రం ఎప్పుడూ మన చేతిలోనే ఉంటుంది. విధాత తలపున రాయబడిన మన జీవిత కావ్యంలో ప్రతి ఒక్క అనుభవమూ ఒక శ్లోకం వంటిది. సుఖాలు అందమైన ఉపమానాలైతే, కష్టాలు మనల్ని బలిష్టంగా మార్చే రూపకాలు. ఈ కావ్యంలో మనం కేవలం నటులమే కాదు, మన జీవితాన్ని మనమే లిఖించుకునే కవులం కూడా. విధి రాసిన మొదటి అక్షరానికి, మన సత్కర్మలతో, నిస్వార్థమైన ప్రేమతో, సేవాతత్పరతతో పరిపూర్ణతను చేకూర్చాలి.విధి మనకు కేవలం అస్తవ్యస్తమైన మట్టి ముద్దను మాత్రమే ఇచ్చింది. ఆ మట్టికి ఒక అద్భుతమైన ఆకారాన్ని ఇచ్చి, మనోహరమైన మూర్తిగా తీర్చిదిద్దే కళ, నైపుణ్యం పూర్తిగా మన చేతుల్లోనే ఉన్నాయి. విధి అనేది అవకాశం, ఆ అవకాశాన్ని కళాఖండంగా మార్చడమే మానవ జీవిత పరమార్థం.

**డా .సూర్యదేవర రామకృష్ణ , 9490754169**

# సెంట్రింగ్ కార్మికుల డిమాండ్ల సాధనకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మర్రి రాశేఖర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి మేడ్చల్) మే 27**

గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ , నేరేడ్మెట్ జోన్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో సఫిల్ గూడ చౌరస్తాలో సెంట్రింగ్ కార్మికులు వారి సమస్యలను మరియు వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గత కొద్ది రోజులు నిరాహార దీక్ష చేస్తున్నారు. సెంట్రింగ్ కార్మికుల దీక్ష కార్యక్రమానికి మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారి డిమాండ్ల సాధనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు వారి డిమాండ్లపై అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు నియోజకవర్గంలో ఉన్నటువంటి భావన నిర్మాణ, మరియు సెంట్రింగ్ కార్మికులకు ప్రతి ఒక్కరికి లేబర్ కార్డు అందేలా ఎమ్మెల్యే కృషి చేస్తానన్నారు కార్మిక శాఖ, కార్మికుల సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న కార్మికులకు లేబర్ కార్డు ద్వారా లభించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటు పాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చిన నేనున్నానని ప్రజల పక్షాన నిలబడే నిజమైన నాయకుడు మన ఎమ్మెల్యే మర్రి



రాజశేఖరరెడ్డి శేఖర్ రెడ్డి అని సెంట్రింగ్ కార్మికుల సంక్షేమ సంఘం సభ్యులు కొనియాడారు . తక్షణమే మా సమస్యపై స్పందించి దీక్షా శిబిరానికి చేరుకొని కార్మికులకు మద్దతు తెలిపిన శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ గారికి మరియు బద్దం పరుశురాం రెడ్డి కి కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఖలీల్, నీలం సతీష్, ఉస్మాన్, సిక్కా ప్రభాకర్ గౌడ్, హేమంత్ పటేల్, బాలకృష్ణ సూరి, ఫరీద్,ఇమ్రాన్,మారుతి ప్రసాద్, శ్రీనివాస్, సాయి ముదిరాజ్, సర్వేశ్, రాజశేఖర్, ఉమేష్, వినీత్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు సెంట్రింగ్ కార్మికుల సంక్షేమ సంఘం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువతకు దిశానిర్దేశం చేసే శక్తులు ముందుకు రావాలి

ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజలకు ప్రత్యామ్నాయం కాలేవన్న దేవన్న

**గోదావరిఖని మే 27,( ప్రజాతీర్పు):**



దేశంలో యువత తీవ్ర నిరాశలో ఉందని, యువత ఆశయాలను అర్థం చేసుకుని వారికి సరైన దిశానిర్దేశం చేసే రాజకీయ, ప్రజా ఉద్యమ శక్తులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామిక ఉద్యమాల మిత్రుడు దేవన్న అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు శ్రామిక వర్గ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. యువత మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు విఫలమయ్యాయని దేవన్న అభిప్రాయపడ్డారు. యువతను ప్రోత్సహించాల్సిన సంఘాల నాయకత్వం వృద్ధుల చేతుల్లోనే కొనసాగుతుండటం సమాజానికి మేలు చేయదన్నారు. యువ నాయకత్వాన్ని ఎదగనివ్వాలనే ఆలోచన చాలా సంఘాల్లో కనిపించడం లేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో యువత రాజకీయ నాయకుల పట్ల చూపుతున్న ఆకర్షణను ప్రస్తావిస్తూ, ప్రజల భావోద్వేగాలను, ఆశయాలను అర్థం చేసుకున్న శక్తుల వెంట యువత కదులుతోందన్నారు. ప్రజా సంఘాలు, మేధావులు, రచయితలు ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం కావాలని ఆయన సూచించారు. కొన్ని ప్రాంతీయ పార్టీలు ప్రారంభంలో ప్రజల్లో ఆశలు రేకెత్తించినప్పటికీ, కాలక్రమేణా అవినీతి ఆరోపణలు, రాజకీయ ఒత్తిళ్లతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని దేవన్న వ్యాఖ్యానించారు. త్యాగం, నిబద్ధతతో పనిచేసే ఉద్యమ శక్తులే ప్రజల మన్ననలు పొందగలవన్నారు. దశాబ్దాలుగా ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యమకారుల త్యాగాలను సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఇంకా రాజ్యాంగ హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగుతుండటం పాలక వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణలో ప్రజా ఉద్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని దేవన్న తెలిపారు.



## గార్ల మండలంలో స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 27**

గార్ల. భారతదేశపు తొలి ప్రధానమంత్రి స్వాతంత్ర సమరయోధుడు నవభారత నిర్మాత భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి ఘనంగా నిర్వహించారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హథిరాం ఆమె మాట్లాడుతూ దేశ పురోగతికి నెహ్రు దూర దృష్టితో రూపొందించిన ప్రణాళికలు ఆయన పాటించిన ప్రజాస్వామ్య విలువలు శాంతి విజ్ఞాన సాంకేతిక రంగాల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మర్రిగూడెం సర్పంచ్ భూక్యరామ్ సింగ్ పినిరెడ్డిగూడెం సర్పంచ్ వీరన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు శంషాద్ బేగం దీకొండ రాము కోల కుమార్ గౌడ్ షేక్ యాకుబ్ పాషా గట్టు సాయన్న సర్వీస్ ఏదునూరి ఐలయ్య డిజె శ్రీకాంత్ ప్రభాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొ నివాళులర్పించారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసిన ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన పట్టణ అధ్యక్షుడు

**ఖానాపూర్,మే 27 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన 1వ వార్డు కౌన్సిలర్ గొర్రె గంగాధర్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గంగాధర్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేసినట్లు తెలిపిన పట్టణ అధ్యక్షుడు.





## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాలరూరల్) మే 27**

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఈరోజు పెగడపల్లి మండలంలోని రాజారాం పల్లి ఐకెపి వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ సందర్శించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందావద్దని అన్నారు అలాగే కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు ఒరుగల అరుణ శ్రీనివాస్ ఐకెపి ఎపిఎం రవివర్మ,స్థానిక ఉపసర్పంచ్ మహేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి మహేష్ ఐకేపీ సిసి స్వామి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ మిట్టపెల్లి లత రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నిధుల దుర్వినియోగంపై వస్తున్న వస్తవాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు బైంసా) మే 27**

నిర్మల్ జిల్లాలోని బైంసా పట్టణంలోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల,మదిన కాలనీ,బైంసాప్రధానోపాధ్యాయునిపై పాఠశాలకు మంజూరైన స్కూల్ కాంప్లెక్స్ మరియు పాఠశాల గ్రాంట్ స్కావెంజర్ల నిధుల దుర్వినియోగం పైవచ్చిన ఆరోపణలను,నిష్పక్షపాతంగా విచారించి తగు చర్యలు తీసుకోగలరని పి ఆర్ టి యు టి ఎస్, సంఘ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న,బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పిఆర్ టి యు టి ఎస్,సంఘ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేంద్రబాబు బి వి రమణ రావు లు కలిసి ప్రాతినిధ్యం చేశారు ముఖ్యంగా కాంప్లెక్స్ గ్రాంట్ స్కూల్ గ్రాంట్ నిధులను నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకు ఖాతా నుండి విడుదల చేసి దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరియు పాఠశాల పురాతన భవనం కూల్చివేసి దానికి సంబంధించిన మిగులు సామాన్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి దాని ద్వారా వచ్చిన నిధులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు పలు పత్రికలలో రావడం వలన సంఘం స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారికీ ప్రాతినిధ్యం చేసి



నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను నియమించి విచారణ చేసి సదరు ప్రధానోపాధ్యాయునిపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకొని పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా మరియు పాఠశాలను బలోపేతం చేయాల్సిందిగా. ప్రాతినిధ్యం చేయడం జరిగింది. దీనికి జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించి ఇద్దరు విచారణ అధికారుల నియమించి నిష్పక్షపాతంగా విచారణ చేయించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ ప్రాతినిధ్య కార్యక్రమంలో బైంసా మండల అధ్యక్షులు ఎస్ గంగాధర్ మండల అసోసియేట్ అధ్యక్షులు గులాబ్ దస్తగిరి ఖాన్ నిర్మల్ రూరల్ మండలాధ్యక్షులు కొబ్బరి శంకర్,ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్,సోన్ మండల ప్రధాన కార్యదర్శి సాయికుమార్,నిర్మల అర్బన్ ప్రాథమిక సభ్యులు భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలసదనం ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు చోటు లేదన్న కలెక్టర్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు ,పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 27 :**

సుల్తానాబాద్ మండలంలోని బాలసదనం ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన బాలసదనం, వృద్ధాశ్రమం, తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 29న ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాలసదనం ప్రారంభోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. బాలసదనంలో పరిశుభ్రత పాటిస్తూ చిన్నారులకు భద్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడి వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. తదుపరి సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా ద్వారా వచ్చే ధృవపత్రాల దరఖాస్తులను సకాలంలో స్క్రూటినీ పూర్తి చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సత్వర సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో బీడబ్ల్యూఓ వేణుగోపాల్, తహసీల్దార్ బషీరోద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## గుంటూరుపల్లిలో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, మే 27 ,(ప్రజా తీర్పు)**

పాలకుర్తి మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవన నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు శాశ్వత వేదికగా ఈ భవనం ఉపయోగపడటంతో పాటు వారి సమావేశాలు, కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. గ్రామీణ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని, మహిళల ఆర్థిక--సామాజిక స్థితిగతుల మెరుగుదలకు ఇలాంటి భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతంతో గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేనేత హక్కుల సాధనకు సమైక్య ఉద్యమం

- గద్వాల సభ తీర్మానం
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన చేనేతలు

**(వి, వెంకటేష్, ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 27**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి చేనేతలకు రావలసిన హక్కుల సాధనకు సమైక్య ఉద్యమాలు చేద్దామని గద్వాల చేనేత సభ తీర్మానించింది. తెలంగాణ చేనేత ఐక్య వేదిక మరియు బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అధ్యక్షతన గద్వాలలో జిల్లా కేంద్రం పద్మశాలి కళ్యాణ మండపంలో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చేనేత హక్కుల సాధన సభకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా చేనేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టి. చిరంజీవులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత వర్గాల పైన తీవ్ర వివక్ష చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 53 లక్షల కేంద్ర బడ్జెట్లో చేనేత రంగానికి కేవలం 200 కోట్లు కేటాయించడం తీవ్ర అన్యాయమని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో ఛాయ్ బిస్కెట్లకు పెట్టే ఖర్చు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేనేతల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు పెట్టడంలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. చేనేతల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా చూస్తున్నాయే తప్ప వారి అభివృద్ధికి, సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టడంలేదని వివరించారు. మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో టెస్కోకు పాలక మండలి, చేనేత సహకార సంఘాలకు పాలక మండలి సభ్యులు లేక చేనేత పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు యర్రమాద వెంకన్న నేత మాట్లాడుతూ 1976కి ముందు తెలంగాణలో హైకో సంస్థ లాభాల బాటలో ఉండేదని, 20% బోనస్ ఇచ్చేవారని 1976లో హైకోను నష్టాలలో ఉన్న ఆంధ్ర ప్రాంత కోఆప్, రాయలసీమ ప్రాంతానికి చెందిన రాయ ఫ్రాబిక్స్ తో విలీనం చేసి ఆప్కో గా ఏర్పాటు చేశారని, ఆప్కో ఏర్పాటు నుంచి నష్టాలనే మూట కట్టుకుందని వివరించారు. తెలంగాణ ఏర్పడితే మళ్లీ హైకోవలే పూర్వ వైభవం వస్తుందని భావించి చేనేత కళాకారులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న టెస్కో ను బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి మాట్లాడుతూ నిజాం పరిపాలనకు పూర్వం నుండి చేనేతల స్థితిగతులను సభకు వివరించారు. చేనేత వృత్తిపై ఆధారపడ్డ చేనేత సామాజిక వర్గాలు ఐక్య ఉద్యమాలు చేయడం ద్వారా తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

**కె.బి -రామ్మోహన్ పద్మశాలి, ఉపాధ్యక్షుల తెలంగాణ చేనేత ఐక్యవేదిక**



## అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, మే 27,(ప్రజాతీర్పు):**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గౌతమి నగర్‌లో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల భావనలు పెంచి సామాజిక సమగ్రతకు దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివి...

### డి సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 27.**

కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 62వ వర్ధంతి కార్యక్రమం జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా డి సి సి అధ్యక్షుడు గాజెంగి నందయ్య గారు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో నెహ్రు గారి పాత్ర మరువ లేనిదని, దేశ స్వాతంత్ర అనంతరం వారు ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో చిర స్థాయి గా మిగిలి పోయాయని, వారు అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యానంతర భారతదేశ అభివృద్ధికి పునాదులు వేసిన మహానేతగా, ప్రజాస్వామ్య విలువలకు మార్గదర్శిగా, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి కృషి చేసిన దూరదృష్టి గల నాయకుడిగా నెహ్రూ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి. నాగ బూషణం, సమిండ్ల. శ్రీనివాస్, కౌన్సిలర్ కుర్మచలం. అనిల్,బండ శెంకర్, దుమల రాజ్ కుమార్, భార్గవ్,బొల్లి శేఖర్, కుర్సీద్,ద్యావన్ పల్లి. రాజేందర్, భోగ నాగ బూషణం, ఉషాకోలా. గంగాధర్, కమాటాల. జగదీష్, ప్రతాప్ సేవాదళ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోడెం సారయ్య గౌడ్ గారి కుటుంబానికి సంతాపం తెలియజేసిన ఏజెన్సీ గౌడ్ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం గౌడ్ ,మండ రాజన్న గౌడ్.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) మే 27**



బయ్యారం తెల్లవారుజామున ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరిన మోడెం సారయ్య గౌడ్ బుధవారం తెల్లవారుజామున స్వర్గస్తులు అయ్యారని తెలుసుకొని వారి యొక్క కుటుంబానికి సంతాపాన్ని తెలియజేసిన ఏజెన్సీ గౌడ్ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం గౌడ్ , మండ రాజన్న గౌడ్ గారు ఇరువురూ సంతాపం తెలియజేశారు వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మరియు బంధుమిత్రులకు ధైర్యాన్ని తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మోడెం సారయ్య గౌడ్ బయ్యారం గౌడ్ సంఘం తరపున ఎన్నో ఉద్యమాలలో మరియు ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నారు అని. గుర్తు చేశారు .




## పొగాకు నిషేధిత దినోత్సవ పోస్టర్ల విడుదల

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 27**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత బుధవారం ప్రపంచ పొగాకు నిషేధిత దినోత్సవం సందర్భంగా పోస్టర్లను కరపత్రికలను బ్యానర్లను అవగాహన కార్యక్రమంలో కోసం విడుదల చేయడం జరిగినది జిల్లాలో ఈనెల 25వ తేదీ నుండి 31 వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ముఖ్యముగా పొగాకు రహిత సమాజం ఆరోగ్యకరమైన భవిష్యత్తు అనే నినాదంతో ముందుకెళుతూ పొగాకు వాడడం ఇతరులను వాడకుండా ప్రోత్సహించడం పిల్లలను పొగాకు పరిశ్రమ ప్రలోభాల నుండి రక్షించడం కార్యక్రమాలు చేపట్టినట్టు తెలియజేసినారు ముఖ్యంగా పాఠశాలలు మొదలైన తర్వాత కళాశాలలో పాఠశాలలో ఈ పొగాకు రైత సమాజం ఆరోగ్యకరమైన భవిష్యత్తు పైన అవగాహన కలిగించడం జరుగుతుంది. ఇప్పుడు ప్రభావిత ప్రాంతాలు బస్టాండ్లు రైల్వే స్టేషన్లో ఇతర ప్రాంతాల్లో అవగాహన కలిగించడం మానసిక ఆరోగ్యం కోసం అవగాహన కలిగించడం పొగాకు నియంత్రణలో పొగాకు ఉత్పత్తులను దూరం చేయడము పొగాకును విడిచిపెట్టండి ఆరోగ్యం కరమైన జీవితం గడపండి అనే నినాదంతో ఈ కార్యక్రమంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్,డాక్టర్ అరుణ శ్రీ,డాక్టర్ అనిల్, ఆర్ఎస్ పద్మ,సుమన్,హారిక, కాంతారావు,సురేందర్, మరియు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పచ్చి రొట్టె విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, మే 27 ,(ప్రజా తీర్పు):**



రైతుల ఆదాయం పెంపుతో పాటు భూమి సారవంతం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలంలో బుధవారం రైతులకు 50 శాతం రాయితీపై పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు విత్తన సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "పొగ లేని పొలం – – రోగం లేని గ్రామం" అనే నినాదంతో రైతులు పంట అవశేషాలు, గడ్డి, కొయ్యలను కాల్చకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గడ్డి తగలబెట్టడం వల్ల గాలి కాలుష్యం పెరగడమే కాకుండా నేల సారం తగ్గే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాలను శాస్త్రీయ పద్ధతుల్లో వినియోగిస్తే భూమి సారవంతం పెరిగి దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది వానాకాలం ముందు రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె, జీలుగ, జనుము విత్తనాలను అందజేస్తోందని పేర్కొన్నారు. ఈ విత్తనాలు భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంచి పంటల ఉత్పాదకతకు దోహదపడతాయని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే దిశగా రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ, నాణ్యమైన విత్తనాల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. రైతులు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా వ్యవసాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామగుండం ఏఎంసీ చైర్మన్, కన్నాల సింగిల్ విండో చైర్మన్, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీడీవో, ఎస్‌హెచ్ఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రకృతి విపత్తుతో రోడ్డున పడిన కుటుంబానికి అండగా కౌన్సిలర్లు

**ఖానాపూర్, మే27 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులతో పలుచోట్ల నష్టం సంభవించింది. ముఖ్యంగా 4వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీలో గాలివాన తీవ్ర ప్రభావం చూపింది. బోగు నర్సయ్య, బోగు రవి కుటుంబాలకు చెందిన ఇంటిపై ఉన్న రేకుల కప్పు పూర్తిగా ఎగిరిపోవడంతో స్వల్ప గాయాలై తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సుమారు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రేకులు గాలి వేగానికి దాదాపు 200 మీటర్ల దూరంలో ఉన్న మరో ఇంటి పైకప్పుపై పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న 4వ వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్ వెంటనే అక్కడికి చేరుకుని బాధితులను పరామర్శించారు. తక్షణ అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారు తలదాచుకునేందుకు తన సొంత గదుల్లోనే తాత్కాలిక వసతి కల్పించారు. కాగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచనల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్,డిసిసి ఉపాధ్యక్షుడు రాజుర సత్యం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన ఆయన, తక్షణ సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. రాబోయే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిమ్మల రమేష్,ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ గొర్రె గంగాధర్,నాయకులు జమాల్ ఖురేషీ,కస్తూరి మహేష్,జన్నారపు శంకర్ పాల్గొన్నారు.

## ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన

**మంథని, మే-27(ప్రజాతీర్పు)**



మంథని మండలం ఖానాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి బుధవారం సర్పంచ్ సంగెం అరుణ-గట్టయ్య శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఖానాపూర్ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పురోగతికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం విద్యార్థుల భద్రతకు దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 27.**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ, మెట్ పెల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి , తహసీల్దార్ లు , ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనముల దుకాణాల తనిఖీ

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) మే 27:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని ఎరువులు, విత్తనముల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వెల్గటూర్ ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ లను పరిశీలించారు. అలాగే ఆయా కంపెనీల డీలర్లు ఎవరైనా ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయించిన, నకిలీ పురుగు మందులు, విత్తనాలు మరియు హెచ్ టి కాటన్ అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న నాణ్యమైన సన్న వరి రకాల విత్తనాలు అందుబాటులో ఉంచాలని విత్తనాల డీలర్లను, దుకాణదారులను ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మీశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 27(ప్రజాతీర్పు )**



జిల్లాలో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, తేమ శాతానికి వచ్చి ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదని కలెక్టర్స్పష్టం చేశారు. అంతకుముందు కలెక్టర్ జాఫ్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల వద్ద వేచి ఉన్న లారీల వివరాలు, అన్‌లోడింగ్ వేగంపై అధికారులను ఆరా తీశారు. రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను వెంటవెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్లు సంతోష్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరం హుస్నాబాద్ ఇంజనీరింగ్ కాలేజ్

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ మే 27 ప్రజా తీర్పు**




గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్యను అందించే గొప్ప అవకాశం హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోడ్ ఎస్ యు సి ఈ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. తెలంగాణ ఎంసెట్ రాసిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ తరుపున అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.గత విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్యను అందించే గొప్ప అవకాశం గా శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ లు 22 ఉన్నాయి.ఎంసెట్ రాసిన విద్యార్థులు శాతహన యూనివర్సిటీ కాలేజీ ఆప్షన్ తీసుకోవాలని విద్యార్థులను కోరారు.కాలేజీ కి అడ్మిషన్ రావాలని ప్రైవేట్ కాలేజీ తో పోటీగా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాం అన్నారు.శాతాహవాన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ శాశ్వత భవనాలు ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరమే వసతులు ఏముంటాయి అనే అపోహ అవసరం లేదు.మంచి వసతి కలిగిన పాలిటెక్నిక్ కాలేజీలో తరగతులు నడుస్తున్నాయి. విద్యార్థినీ విద్యార్థులకు మొదటి సంవత్సరమే వేరువేరు హాస్టల్ వసతి సౌకర్యాలు కల్పించాం. రవాణా సౌకర్యం ఇబ్బందులు లేవు. శాతవాహన ఇంజనీరింగ్ కాలేజ్ హుస్నాబాద్ పట్టణంలోనే ఉంది. మొదటి సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ సి ఎస్ ఈ 60 సీట్లు,కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 60 సీట్లు,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఈసీఈ కి సంబంధించి 60 సీట్లు, ఇన్ఫర్మేషన్ ఐటీ టెక్నాలజీకి సంబంధించి 60 సీట్లు,బయో టెక్నాలజీ కి సంబంధించి 60 సీట్లు,బీటెక్ లో ఐదు కోర్సులకు సంబంధించి 60 సీట్ల చొప్పున 300 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు 157 ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి.

8532 సీట్లు ప్రభుత్వ కాలేజీలో , ప్రైవేటు కాలేజీలో లక్షా 18 వేల 542 సీట్లు ఉన్నాయి. తెలంగాణ ఎంసెట్ రాసిన విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల వసతులతో శాతాహవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణం జరుగుతుంది. విద్యార్థులంతా శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఆప్షన్ తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ కాలేజీ.మెరిట్ మౌలిక సదుపాయాలు, డిజిటల్ లైబ్రరీ ,డిజిటల్ తరగతి గదులు కంప్యూటర్,సైన్స్ ల్యాబ్ ,ఆధునిక వసతి సౌకర్యాలు , వర్క్ షాప్స్ ,డ్రాయింగ్ రూమ్ ఉన్నాయి. హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోసం ప్రభుత్వం 36 ఎకరాల భూమి కేటాయించింది. భవనాలు మరియు హాస్టల్ నిర్మాణానికి 44.12 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. త్వరలోనే భవనాలు నిర్మాణాలు ప్రారంభం కాబోతున్నాయి. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రత్యేక కంప్యూటర్ మరియు సంబంధిత ల్యాబులు వంటి సౌకర్యాలు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఉన్నాయి.ప్లేస్‌మెంట్స్ మరియు కెరీర్ గైడెన్స్ అవకాశాలతో ఈ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు కల్పిస్తుంది. ప్రత్యేకంగా పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతానికే సమీపంలో బీటెక్ విద్యను అభ్యసించే అవకాశం కలగడం ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలవనుంది.శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ , పుస్తకాల పంపిణీ, కాలిక్యులేటర్ పంపిణీ చేయడం జరుగుతుంది. బాలికలకు మరియు బాలురకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రత్యేక హాస్టల్ సదుపాయం కూడా అందిస్తుంది. స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్స్ మరియు పేటెంట్స్ రీసెర్చ్ పై అవగాహన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం తో వివిధ అంతర్జాతీయ దినోత్సవాల నిర్వహణ చేయడం జరుగుతుంది. అంతర్జాతీయ సదస్సులు , నిపుణుల ఉపన్యాసాలు,క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం శాతవాహన విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. తెలంగాణ లోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి తమ భవిష్య త్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలరు.తమ ప్రాంతానికే సమీపంలో అత్యాధునిక వసతులతో కూడిన విద్యాసంస్థలో చదివే అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలనీ కోరారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత కరీంనగర్ , జనగామ , సిద్దిపేట, హనుమకొండ లకు మధ్యలో ఉంటుందని హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## బిల్డర్స్ మజాకా.. మల్లంపేట్ లో ఎక్కడ చూసినా వారిదే హవా

**మల్లంపేట్ మే 27 ( ప్రజా తీర్పు )**




మల్లంపేట్‌లో అక్రమ నిర్మాణంపై స్థానికుల ఆగ్రహం సెట్‌బ్యాక్‌లు లేకుండా ఆరు అంతస్తుల భవనం నిర్మాణం.. పట్టించుకోని అధికారులు? దుండిగల్ సర్కిల్ పరిధిలోని మల్లంపేట్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా సుమారు ఆరు అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతుండగా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతంలో నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా భవనాన్ని ఎత్తుగా నిర్మిస్తున్నారని, కనీస భద్రతా ప్రమాణాలు కూడా పాటించడం లేదని చెబుతున్నారు. భవనం చుట్టూ తగినంత ఖాళీ స్థలం లేకపోవడంతో భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ స్థలంలో కార్మికులు భద్రతా పరికరాలు లేకుండా పని చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని, భారీ స్కాఫోల్డింగ్ మధ్య పనులు కొనసాగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై వెంటనే విచారణ జరిపి, అనుమతులు పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దుండిగల్ మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం స్పందించి నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతున్నారు.

## ప్రజా ఆరోగ్యం మెరుగుపరచడానికి బస్తీ దవాఖాన ఏర్పాటు

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి మేడ్చల్) మే 27**

మురికివాడలో ప్రజా ఆరోగ్యం మెరుగుపరచడానికి బస్తీ దాఖానాల ఏర్పాటు కు చర్యలు తీసుకుంటున్నామని డిఎంహెచ్వో ఉమా గౌరీ పేర్కొన్నారు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్టాప్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ లో బస్తీ దవాఖాన ఏర్పాటుకు పరిశీలించారు అలాగే ఇందిరా నెహ్రూ నగర్ కాలనీలో ఉన్న స్థలాన్ని సైతం పరిశీలించారు త్వరలో బస్తీ దవాఖాన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లావణ్య బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రామ యాదవ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు



## క్రీ.శే.రాజమొగిలి సంస్కరణ సభకు హాజరై నివాళులు అర్పించిన చైర్పర్సన్ దావ స్వాతి

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 27**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాబూక్యాంప్ నివాసులు, నేత్రదాత కీ.శే.జక్కోజు రాజమొగిలి సంస్మరణ సభలో పాల్గొని నివాళులు అర్పించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి-రమేష్ బాబు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, మాట్లాడుతూ పుట్టెడు దుఃఖంలో ఉండి నేత్రదానం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి కీ.శే. జక్కోజు రాజమొగిలి, కుటుంబసభ్యులు నేత్రదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయం అన్నారు..వారి స్ఫూర్తితో ప్రజలందరు నేత్ర, అవయవదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు.. అనంతరం రాజమొగిలి, కుటుంబసభ్యులకు ప్రశంసాపత్రం అందజేశారు. నేత్రదానం పై అవగాహన కల్పించిన,జనహిత సేవా సమితి అధ్యక్షులు ఆడెపు సతీష్ మరియు వారి బృందానికి అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జానహిత సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి.

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే27**



జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో నరసింహా రావు, తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడీవో గణేష్, ఏవో రాజ్ కుమార్, ఆర్ఐ లు రేవంత్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అక్కు

**హుస్నాబాద్ మే 27 ప్రజా తీర్పు**



బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన మిలిటెంట్ యాక్టివిటీ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుని తక్షణమే అరెస్ట్ చేయాలని మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో యువతను, ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయని అన్నారు. నిరసనలు, ధర్నాలు వంటి కార్యక్రమాలను మానుకుని ఉద్యమాల బాట పట్టాలని, మిలిటెంట్ తరహా కార్యక్రమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, సింగరేణి భవనాలను కూల్చివేయడం, రైలు పట్టాలను విరగొట్టాలని వ్యాఖ్యానించడం ద్వారా కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. బాల్క సుమన్ మాట్లాడిన వీడియోలు, పత్రిక క్లిప్పింగులను ఫిర్యాదుకు జత చేసి హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో అందజేశామని తెలిపారు. ఈ వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి రాష్ట్ర డీజీపీ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,బాల్క సుమన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదులో స్థానిక కౌన్సిలర్ పూదరి వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి, పున్న సది, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, గుగులోతు రాజు నాయక్, పున్న రంజిత్, దినేష్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.




## గో సంరక్షణ చట్టం అమలుకు విహెచ్‌పీ, బజరంగ్ దళ్ వినతి

**ఖానాపూర్,మే 27 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో గో సంరక్షణ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తాసిల్దార్ సుజాతకి,ఎస్ఐ రాహుల్ గైక్వాడ్,మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బజరంగ్దళ్ నాయకులు మాట్లాడుతూ అక్రమ గో రవాణాను అడ్డుకోవడంతో పాటు గోవధకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న గోవధ,పశువధ కేంద్రాలను వెంటనే తొలగించి హిందువుల మనోభావాలను పరిరక్షించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.గో సంరక్షణ చట్టం అమలులో అధికారులు మరింత కట్టుదిట్టంగా వ్యవహరించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు పిచరా రాంచందర్,బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్,జిల్లా సహా సంయోజక్ ఆసం ఉదయ్,తంగళ్లపెల్లి రాజశేఖర్,ప్రఖండ గోరక్షక్ తాళ్ల భూమేష్,పట్టణ విద్యార్థి ప్రముఖ్ ఎడ్ల సాయిప్రణీత్,హర్షిత్, సాయికుమార్ తదితర బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా గ్రామైక్య సంఘ భవనాలకు భూమి పూజ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి) మే 27:**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ఉండేడ,ముంజంపల్లి, మారేడ్ పల్లి,గొడిశెలపేట గ్రామాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా గ్రామైక్య సంఘ భవనాలకు ఆయా గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామైక్య సంఘం సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సంగ రమేష్ యాదవ్,ఎంపీడీవో దొండ కృపాకర్, పంచాయతీ రాజ్ ఏఈ, ఏఎంసీ ఇంచార్జి చైర్మన్ గోల్ల తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్, బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్ లు ఆవుల మమత- తిరుపతి, సింగిరెడ్డి లింగారెడ్డి, బాలసాని శారద - మల్లేశం, కందికట్ల అమృత-రాజేష్, కొత్తపేట సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, పడకల్ సర్పంచ్ బెద్దల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిదం మొగిలి, కోడిపెల్లి శ్రీనివాస్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పొట్లపల్లి సత్యనారాయణ రావు, వడ్కాపురం రవి, గాజుల లక్ష్మణ్, సూధమల్ల వంశీ, కనుకుట్ల రఘు, మంతెన నర్సయ్య, తోడేటి బాల్ లింగం గౌడ్, ఆయా గ్రామాల సిఏలు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికులకు బెంచీలను ఏర్పాటు చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 27**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రయాణికుల కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెల్టర్ లో ప్రయాణికులు కూర్చోడానికి వీలుగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బెంచి లను ప్రారంభించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి-రమేష్ బాబు,ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యం కోసం వేచి ఉండే ప్రదేశాలలో విశ్రాంతి తీసుకోవడానికి బెంచీలను ఏర్పాటు చేసిన దాతలను అభినందించారు.. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి వివోఏలసమ్మెకు సిపిఐఎం సంపూర్ణ మద్దతు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 27**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో ఐకెపి వివోఏలు చేస్తున్న సమ్మె నేటికీ 10వ రోజుకుచేరింది.ఈసందర్భంగా సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి,నాయకులు పానుగంటినరేష్ కుమార్ నాగుల నర్సాగౌడ్,సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణమద్దతుతెలియజేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్స్ కు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. ఐకెపి వివో ఏలకు కేవలం 5000 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. వివో ఏ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని చేస్తున్నటువంటి సమ్మె న్యాయమైనది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి ఇప్పటివరకు నెరవేర్చలేదు.వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించడం కనీస వేతనాలు పెంచడం తదితర డిమాండ్స్ ని ప్రభుత్వం పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ,సిపిఐ ఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మెకు సంపూర్ణ మద్య తెలియజేయడం జరిగింది.



## బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పటిష్ట భద్రత ఏర్పాట్లు

**(నారకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా), మే 27**

బక్రీద్ పండగ నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో గల ఈద్గాని ప్రత్యక్షంగా సందర్శించి భద్రతపరమైన ఏర్పాట్లును పరిశీలించి అధికారులకు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... బక్రీద్ పండుగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.జిల్లాలో ఉన్న ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ అవసరమైన అన్ని భద్రతా చర్యలను పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ లో24/7 వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎస్పీ గారి పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ట్రాఫిక్ ఎస్.ఐ రాజు సిబ్బంది ఉన్నారు.



## ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

- వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) మే 27**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా బుధవారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు,రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ గారు ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ..... ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం దగ్గర ఉండాలని, పట్టణాల్లో,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పీ గారి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఎస్.ఐ లు ప్రేమనదం, శ్రీనివాస్, ఎల్లగౌడ్, సిబ్బంది ఉన్నారు.




## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో "మహిళా భద్రత -- రక్షణ వారోత్సవాలు"

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్) మే 27**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా "మహిళా భద్రత -- రక్షణ వారోత్సవాలు" సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "పోష్ చట్టం (ౠూూం ూఫ్)" పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామ్‌చంద్రన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను నివారించడం ప్రతి సంస్థ యొక్క ముఖ్య బాధ్యత అని తెలిపారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు సమానత్వంతో కూడిన పని వాతావరణం కల్పించేందుకు "ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ ఎట్ వర్క్‌ప్లేస్ యాక్ట్ -- 2013 (ౠూూం ూఫ్)" కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (×జజ) ఏర్పాటు చేయడం తప్పనిసరి అని వివరించి, మహిళలు ఎదుర్కొనే సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల ఫిర్యాదులను గోప్యంగా పరిష్కరించే విధంగా కమిటీ పనిచేస్తుందని, చట్టం మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఉద్యోగ ప్రదేశాలలో ఉద్యోగులు పరస్పర గౌరవం, క్రమశిక్షణ మరియు సమానత్వం పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిపీసీఆర్ కమిషన్ సభ్యులు చందన , జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి శారద , బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి , కుత్బులాపూర్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సీడీపీఓ రేణుక , ఆల్వాల్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సీడీపీఓ స్వాతి, జిల్లా అధికారులు, డీసీపీయూ (ఐజూఖ) టీమ్ సభ్యులు, సఖి టీమ్ సభ్యులు, సూపర్వైజర్లు, మహిళా ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్స్ గోపీకృష్ణ, స్వాతి మహంతి, కృష్ణ మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఇల్లందులో టీడీపీ వర్చువల్ మహానాడు

- హాజరైన ఇల్లందు నియోజకవర్గ టీడీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ఇల్లందు) మే 27**



ఇల్లందు :స్రిలకు 33% సీట్లు ఇవ్వడంపై మరియు స్రి శక్తి, స్రి భద్రతపై ప్రత్యేక తీర్మానంఎన్టీఆర్ హయం నుండి తెలుగుదేశం పార్టీ ఏట నిర్వహించే మహానాడు కార్యక్రమంలో ఈసారి వర్చువల్ గా నిర్వహించడం జరిగింది ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్ నందు సర్పంచులు వార్డు మెంబర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ యొక్క మహానాడుకు హాజరై వీక్షించడం జరిగింది, మహానాడు కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ పార్టీ కార్యనిర్వాహ అధ్యక్షులుగా నియమితులైన నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణ నిలిచారు తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ లో కూడా బలపరుస్తామని అందుకు తగ్గిన ప్రణాళికలతో ముందుకు వస్తామని కార్యకర్తలను నిరంతరం అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా నూతన ఉత్తేజాని పార్టీ కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, చాందావత్ రమేష్ బాబు, అజ్మీర బాలి, వార్డు సభ్యులు అఖిల్, నియోజకవర్గ నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ, మనుబోతుల నర్సన్న,మైపా బాలరాజు, అజ్మీర హరి,దాసరి గోపాల్ కృష్ణ, కోమినేని సత్యనారాయణ, ములకలపల్లి నాగేశ్వరావు, శ్యామ్ తీవరి, దగుల లింగయ్య, చెలిమల బాబు,గోగేలా రాజేష్, ముక్కు శ్రీవెద్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు



## మైనారిటీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది....!

- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

**జమ్మికుంట మే 27 ప్రజాతీర్పు**

బుధవారం జమ్మికుంట పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని దీనికోసం రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను స్థాపించి వీటి ద్వారా వెనుకబడిన వర్గాలవిద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కృషి చేయడం మే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని, రాష్ట్రంలో లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వ పరిరక్షణ ధ్యేయంగా అన్ని వర్గాల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల కోసం గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తామని, ముఖ్యంగా మైనారిటీలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాక్ వర్డ్ ముస్లిం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అంకుష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**జమ్మికుంట మే 27 ప్రజాతీర్పు**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మహిళకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి లు అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర పట్టణ సమాఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నారు. మహిళలు మీ సంఘాల నుండి గ్రూప్ గా కానీ, వ్యక్తిగతంగా గానీ యూనిట్ లు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందుకు సహకరించడానికి ముందుటమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇంచార్జి టీఎంసీ మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు లావణ్య, జ్యోతి, గీత లతో పాటు పలువురు అర్పిలు, ఓబీలు పాల్గొన్నారు.



## ఫ్యూచర్ సిటీని అడ్డుకోవాలన్నా ఆపాలన్న బిఆర్ఎస్ తరం కాదు సామిడి గోపాల్ రెడ్డి

**(వైయాదగిరి ప్రజా తీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే. 27**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని వాతావర్నన్ని బుగర్భజాలాలని స్థానికంగా నివసించే వారి ఆరోగ్యన్ని పాడుచేయాలన్న సకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం లో పర్మసిటిని తీసుకొచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక సకాలంలో స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు ( కేఎల్ఆర్ )కిచన్న గారి లక్ష్మిరెడ్డి ఫ్యూచర్ సిటీ తోపాటు గ్రీన్ పర్మ తీసుకురావడం హర్షనీయం ఫ్యూచర్ సిటీ ఏర్పడితే బిఆర్ఎస్ కు ఫ్యూచర్ లేకుండా అవుతది అన్న ఆలోచనతో తన్నీరు హరీష్ రావు ఫ్యూచర్ సిటీ కి వ్యతిరేకంగా మాట్లాడారు ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడిగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తన్నీరు హరీష్ రావు దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జెరిగింది ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ చరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ జి రవీందర్ రెడ్డి ధరవాత్ స్వామినాయక్, నక్క బాలకృష్ణ, దేవరపల్లి యాదిరెడ్డి గట్టు వీరన్న ,వరి కుప్పల శివ, సార్ల రవి, గండి వేముల కృష్ణ వొళ్ళెబు వెంకటేష్ తిర్మల్ రెడ్డి జెగన్ పుల్లయ్య, శ్రీనివాస్,రమేష్, తిమ్మప్ప,ఆంజనేయులు,స్వామి తదితరులు పాల్గొన్నారు



## మహిళా వారోత్సవాల్లో భాగంగా మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం - అభివృద్ధి ప్రణాళికలపై చర్చ

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.27**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో మే 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మండల సమాఖ్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎస్.ఈ.ఆర్.పి కార్యక్రమాలపై ఏపీఎం సంతోష్ కుమార్ సమీక్ష నిర్వహించారు.మండల సమాఖ్య ప్రగతి నివేదికను చదివి వినిపించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి ప్రణాళికను సిద్ధం చేశారు.ముఖ్యంగా ఎస్.హెచ్.జి లు,బ్యాంకు రుణాల లక్ష్యాలు, శ్రీనిధి రుణాలు,ఎం.ఎఫ్.ఎం.ఈ లోన్స్,మైక్రో ఎంటర్‌ప్రైజెస్,వ్యక్తిగత ఎంటర్‌ప్రైజెస్ అభివృద్ధిపై మండల స్థాయిలో లక్ష్యాలను ఖరారు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శారదమ్మ హాజరయ్యారు. ఆమె పి.వో.ఎస్.హెచ్ చట్టం గురించి వివరించి,పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ,నిషేధం మరియు పరిష్కారం కోసం ఈ చట్టం అమలులో ఉందని తెలిపారు.ముఖ్యంగా అంగన్వాడీ టీచర్లు,సూపర్వైజర్లు మరియు ఇతర మహిళా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం సంతోష్ కుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, సీసీ లు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పుఇల్లందు) మే 27**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారుకామేపల్లి కాంగ్రెస్ పార్టీ స్వర్గీయ రాంరెడ్డి వెంకట్ రెడ్డి సైన్యం ఎమ్మెల్యే కనకయ్య కామేపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు అంతా కూడా గుజ్జర్లపూడి రాంబాబు అండగా ఉండాలిమండలంలో కాంగ్రెస్ పార్టీని ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దాలి.మన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు చేస్తుంది.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకుబలంగాతీసుకువెళ్లాలి. మండల అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గుజ్జలపూడి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలుఅఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం పిసిసి అధ్యక్షులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరుగుతున్న నూతన మండల అధ్యక్షులునియామకల్లో భాగంగా కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గుజ్జలపూడి రాంబాబు ప్రమాణస్వీకారం మహోత్సవం కు



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఫంక్షన్ హాల్ నందుఏర్పాటుచేసిన మహోత్సవానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించిన ఇల్లందు ఎమ్మెల్యేకోరం కనకయ్య వారి వెంట సుడా చైర్మన్ శ్రీ పువాళ్ళ దుర్గాప్రసాద్ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్బానోత్ రాంబాబు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఓబిసిసి అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,కిసాన్, ఎస్సి సెల్ అధ్యక్షులు శేఖర్, బొందయ్య, డిసిసిబి మాజీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, ఏపూరిమహేందర్. కొండపల్లి సొసైటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా కమిటి సభ్యులు పత్తే మహ్మద్, అరెం రవి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గబ్రు నాయక్, మాజీ ఎంపిపి సరిరాం, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మణ్ నాయక్, ప్రవీణ్ నాయక్ పలు గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇండ్ల గణన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 27(ప్రజాతీర్పు )**



జనగణనలో భాగమైన ఇండ్ల గణన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం దిలావర్ పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జనగణన సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ జనగణనలో అత్యంత కీలకమైన ఘట్టమని, దీనిని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలు, ఇప్పటివరకు పూర్తయిన ఇండ్ల వివరాలను ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో అడిగి వాకబు చేశారు. ప్రజల నుంచి సేకరించే సమాచారం ఖచ్చితత్వంతో ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ స్థానికులతో మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధిలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే ప్రభుత్వాలు ప్రజాప్రయోజనార్థం వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలంతా ఎన్యుమరేటర్లు అడిగిన వివరాలను ఖచ్చితంగా అందించి, జనగణన ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో జనగణన సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అకాల వర్షానికి తడిసిన ధాన్యం.. మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**ఖానాపూర్, మే 27 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో అకాల వర్షాలకు తడిసిపోయిన ధాన్యాన్ని బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలల తరబడి ధాన్యం యార్డుల్లోనే నిల్వ ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ రాజ గంగన్న, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు,ముఖ్య నాయకులు లాలు నాయక్, సక్కారం శ్రీనివాస్, శనిగారపు శ్రావణ్, కొక్కల ప్రదీప్, గజేందర్, బీసీ రాజన్న, దేవతి రాజేశ్వర్, కారింగుల సుమన్, చాకలింగన్న,చింటూ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలోని రద్దీ ప్రాంతాలలో విస్తృత తనిఖీలు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 27**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గారి ఆదేశాల మేరకు, డిఎస్పి పురుషోత్తం రెడ్డి గారి సూచనలతో ధర్మపురి సీఐ ఎ రాంనర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్ గారు పట్టణంలో బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మపురిలోని రద్దీ ప్రాంతమైన ధర్మపురి బస్టాండ్ తో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ మరియు శునక దళాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రత దృష్ట్యా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు లేదా సంచులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మహేష్ మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయగలమని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



## మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే - డాక్టర్ సంజయ్ కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 27**

జగిత్యాల జిల్లా రాయికల్ యువజన మార్కెట్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించి తొందరగా మక్కలను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు .రైతులతో మాట్లాడినా ఎమ్మెల్యే మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే మక్కలను కొనుగోలు చేస్తుందని, మొత్తం మక్కలను కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, మొత్తం మక్కలను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటిపెల్లి గంగారెడ్డి,ఏనుగు మల్లారెడ్డి, పడిగెల రవీందర్, గ్రామ, మండల నాయకులు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీజేవైఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 27**



భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ,కేంద్రమంత్రి బండి సంజయ్ ,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి కి , తన నియమకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీజేవైఎం బలోపేతానికి కృషి చేస్తూ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడతూ యువత పక్షాన కొట్లాడుతానని,యువతకు బీజేవైఎం పరంగా అండగా ఉంటామన్నారు.నరెడ్ల ప్రవీణ్ రెడ్డిది స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చిన్నపాపయ్య పల్లె గ్రామం. గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఏబీవీపీ 10 సంవత్సరాలు పూర్తి సమయకార్యకర్తగా, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్‌ల్లో, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పని చేసారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ , మంచిర్యాల అసెంబ్లీ ఇంచార్జ్ ,వరంగల్ పశ్చిమ ఇంచార్జ్ ,కరీంనగర్ అసెంబ్లీ మెంబర్షిప్ సహ ఇంచార్జ్ ,కరీంనగర్ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా పని చేశారు.

# సర్కారు పింఛన్లు ఇస్తామన్నారు.. ఎప్పుడిస్తారయ్యా.. ?

## అయ్యా సార్.. కొత్త పింఛన్లు ఇస్తారంట కదా..? ఎక్కడ చూసినా అదే మాట

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 27**






తెలంగాణ రాష్ట్రంలో లోని జిల్లాలలో, వినిపిస్తోంది. పింఛన్లు వస్తాయంట, దరఖాస్తులు పెట్టండి అంటూ నాయకులు చెబుతున్నారు. అందుకే మీ దగ్గరకు వచ్చాం సార్. అంటూ ఒక్కరు కాదు.ఇద్దరు కాదు.ఎంతో మంది అర్హులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గత మూడు నాలుగేళ్లుగా ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడంతో వేలాది మంది ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నోసార్లు దరఖాస్తులు చేసుకున్నా అవి ఫలితం లేకుండా పోయాయని బాధితులు వాపోతున్నారు. ఎంపీ ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్యే ఎన్నికలు జరిగాయి.సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. మున్సిపల్ ఎన్నికలు కూడా పూర్తయ్యాయి.కానీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాం నుంచే అర్హులు పలుమార్లు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండాపోయిందని చెబుతున్నారు.ఇన్నేళ్ల తర్వాత ప్రభుత్వం కొత్త పింఛన్ల పై ప్రకటన చేయడంతో అర్హుల్లో ఆశలు చిగురించాయి.అయితే ఆ ప్రకటన అమలులోకి రావాలని ప్రజలు కోరుతున్నారు.ప్రతిసారి పింఛన్ల కోసం నాయకులను, అధికారులను ఆశ్రయించినా లబ్ధి చేకూరలేదని పలువురు వాపోతున్నారు.ఎంపీ, ఎమ్మెల్యే, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రతిరాజకీయ నాయకుడిని ప్రజలు అడిగిన ప్రధాన సమస్య పింఛన్లేనని స్థానికులు చెబుతున్నారు. ఎన్నోఏళ్లుగా,ఎదురుచూస్తున్న ఈ సమస్య ఇప్పటికైనా పరిష్కారం అవుతుందా అని వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు ఆశగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి చేయూత పింఛన్లతో పాటు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో అర్హులంతా మళ్లీ కార్యాలయాల బాట పట్టారు. నారాయణపేట జిల్లాలో దాదాపు వంద వేలకు పైగా పింఛన్ దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. అయితే పాత దరఖాస్తులనే పరిశీలిస్తారా..? లేక మళ్లీ కొత్త దరఖాస్తులు స్వీకరిస్తారా..? అనే సందేహం బాధితుల్లో నెలకొంది. ముఖ్యంగా భర్తను కోల్పోయిన మహిళలు, దివ్యాంగులు, వృద్ధులే ఎక్కువగా దరఖాస్తు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఎంపిక విధానం ఎలా ఉంటుందోనని అర్హులు ఆందోళన చెందుతున్నారు. రాజకీయాలకు తావులేకుండా నిజమైన అర్హులకు పింఛన్లు అందించాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రతి నియోజకవర్గానికి రెండు వేల ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించినప్పటికీ, పింఛన్ల విషయంలో మాత్రం నియోజకవర్గానికి ఎన్ని మంజూరు చేస్తారనే అంశంపై స్పష్టత ఇవ్వలేదు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, రాష్ట్రంలో పూరిగుడిసెలు లేకుండా చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఈ విషయాన్ని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, వాటి కేటాయింపులపై స్పష్టత లేకపోవడంతో అర్హులు ఇంకా ఎదురు చూపుల్లోనే ఉన్నారు. పై ఫోటోలో ఉన్న వ్యక్తి పేరు కడికె లక్ష్మీనారాయణ. ఆయన మానసిక దివ్యాంగుడు. కార్యక్రమం చేసుకునే పరిస్థితి లేదు. వికలాంగుల పింఛన్‌కు అర్హుడు. సదరం సర్టిఫికెట్ కూడా ఉన్నప్పటికీ ఇప్పటివరకు దాదాపు వది సార్లు దరఖాస్తు చేసుకున్నా పింఛన్ రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “కనీసం ఈసారైనా వస్తుందేమో.”అని ఆశగా ఎదురు చూస్తున్నారు.

**కపిల్ వాగ్మారే సిఆర్ కే సినియర్ పాత్రికేయులు**
**9640414188**



## తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క

**హుస్నాబాద్ మే 27 ప్రజా తీర్పు**

హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో మలి దశ తెలంగాణ ఉద్యమ అమరురాలు, తెలంగాణ జనసభ అనుబంధ సంఘం అయిన తెలంగాణ కళాసమితి రాష్ట్ర కో కన్వీనర్, తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 27వ వర్ధంతిని బుధవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా జరుపుకుని నివాళులు అర్పించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ కళాసమితి రాష్ట్ర కో కన్వీనర్ గాబెల్లి లలితక్క పనిచేసి చంద్రబాబు ప్రభుత్వం లో 17ముక్కలుగా నరకబడిం దన్నారు.లలితక్క అమరత్వంతో తెలంగాణ ఉద్యమం బలపడిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ... బెల్లి లలితక్క గొల్ల కుర్మ డోల్ దెబ్బ రాష్ట్ర బాధ్యులు గా ఉంటూ తెలంగాణ లోని అన్ని గ్రామాల్లో పర్యటన చేసి తమ హక్కులు కాపాడుకోవాలి అని గుర్తు చేస్తూ ఐక్యత గా ఉండాలని గుర్తుచేశారు. అదేవిధంగా గుట్కా, సారా కు వ్యతిరేకంగా సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. వ్యభిచారం కు వ్యతిరేకం గా పోరాటం చేసిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ ద్యాగల సారయ్య మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో బెల్లి లలితక్క పాత్ర అమోఘం అని,ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరగాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ గురించి చర్చించి, కొన్ని తీర్మాణాలు చేసారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి జేఏసీ చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, కౌన్సిలర్ గాదెపాక రవీందర్ సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు కేడం లింగ మూర్తి,బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రాంరెడ్డి,సీపీఐ నాయకులు గడిపే మల్లేష్, స్ఫూర్తి క్లబ్ అధ్యక్షుడు పందిళ్ల శంకర్, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,బండి పుష్పరాజగోపాల్ రావు ,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, వొసకుల సుధాకర్, ఏనుగు మల్లారెడ్డి, అబ్బరబోయిన రవీందర్, ఎదులాపురం తిరుపతి, రాంచంద్రం, సుద్దాల చంద్రయ్య, ఆకుల వెంకట్, మల్లికార్జునరెడ్డి ,కన్నోజు రామకృష్ణ, శేషు, రవీందర్ గౌడ్,భాస్కర్ నాయక్,ఏడబోయిన తిరుపతి రెడ్డి, మండల జంపన్న, మండల సురేందర్, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, మురళి, తొందూరి ఎల్లయ్య,ప్రవీణ్, కుమారస్వామి, రావుల రమేష్, జగదీశ్వర్, కొంరెల్లి, పత్తేమ్ రమేష్, యాదగిరి, పాల్గొన్నారు.



## నవాబుపేట లో ఘనంగా రమాబాయి 91వ వర్ధంతి

**చిగురు మామిడి మే27 ప్రజా తీర్పు**

నవాబుపేట అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డా, బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి 91వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రమాబాయి అంబేద్కర్ వెన్నంటి ఉండి ఆయన ఎదుగుదలకు ఎంతో తోడ్పడిందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోయిని విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బోయిని సతీష్, వ్యవస్థాపక అధ్యక్షులు ఆది మల్లయ్య, బిస్పి జిల్లా నాయకులు బోయిని బాబు, భారత నాస్తిక సంఘం నాయకులు కూతురు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల్ అధ్యక్షులు ఎండీ షాబొద్దీన్, మాజీ ఎంపీటీసీ బరిగేల వెంకటేశం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుళ్ల కనుకయ్య, పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు కంది వేణు, మాజీ వార్డ్ మెంబెర్ మాడ శ్రీను, రజక సంఘం అధ్యక్షులు వరుకొలు సారయ్య, యాదవ సంఘం నాయకులు తొట్ల కృష్ణ, బోయిని వెంకటయ్య బోయిని రాజు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 27(ప్రజాతీర్పు ):**



రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బుధవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తడిచిన ధాన్యం విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరంలేదని, తడిచిన వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల వారిగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆయన సమీక్షించారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. హమాలీల, రవాణా సమస్య లేకుండా చూడాలన్నారు. కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీసీ అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. రోజువారీగా నిర్దేశిత కొనుగోలు లక్ష్యాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీసీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020